రమణీయం.. రాములోరి లగ్గం

మెదక్ మున్సిపాలిటీ: కోదండ రామాలయంలో పల్లకీ సేవలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నర్సాపూర్: సీతారాంపూర్‌లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: సీతారాములకు పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ దంపతులు

కోదండ రామాలయంలో నృత్యం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు

- వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం
- రామరాజ్యం కావాలని కోరుతున్నారు
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పూజలు
- కోదండ రాముడికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు
- కల్యాణ మహోత్సవాన్ని కనులరా వీక్షించిన భక్తజనం

శ్రీరామనవమి పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణం ఆదివారం వైభవంగా జరిగింది. వివాహ ఘట్టాన్ని వీక్షించిన భక్తజనం తన్మయత్వంలో మునిగితేలారు. శ్రీరాముడు తన రాజ్యంలో ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకున్నాడని, ప్రజల శ్రేయస్సు కంటే తన వ్యక్తిగత జీవితం తన ఆనందం గురించి ఎప్పుడు ఆలోచించలేదని అందుకే శ్రీరామరాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటారని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. నర్సాపూర్‌లోని సీతారాంపూర్ గ్రామంలో ఏటా నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. చిలిపిచెడ్ మండలంలోని రాందాస్‌గూడలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, ఒడిబియ్యం సమర్పించారు. కౌడిపల్లి మండల కేంద్రంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు స్వామివారి పల్లకీ సేవలో పాల్గొన్నారు. సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి, కల్యాణ మంటపం వరకు నిర్వహించిన ఎదుర్కోళ్లలో పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆమె వెంట పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు మాజీ జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జున్‌గౌడ్, బట్టి జగపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్, కిశోర్, మల్లేశం, మెదక్ మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, నాయకులు మోచి కిషన్, రంజిత్, శ్రీకాంత్, శంకర్, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు దంపతులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పాపన్నపేటలో నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి ఏడుపాయల దేవస్థానం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించారు. లక్ష్మీనగర్‌లో నిర్వహించిన సీతారామ కల్యాణ మహోత్సవంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు పాల్గొన్నారు. కోదండ రామాలయాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బండ నరేందర్, కలెక్టర్ దంపతులను సత్కరించారు. పెద్ద శంకరంపేటలోని రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.


చిలిపిచెడ్: రాందాస్‌గూడలో సీతారాముల కల్యాణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- న్యూస్‌నెట్‌వర్క్, మెదక్, ఏప్రిల్ 6

రామాయంపేట: ప్రగతి ధర్నారంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ మెదక్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంఠారెడ్డి

చేగుంట: సువర్చాల హనుమాన్ ఆలయం వద్ద సీతారాముల విగ్రహాలతో పరంజ్యోతి దంపతులు

రామాయంపేట సీతారాముల కల్యాణోత్సవంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట: అంబాజిపేటలో స్వామివారికి ఎదుర్కోలు నిర్వహిస్తున్న భక్తులు

పాపన్నపేట: లక్ష్మీనగర్‌లో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

రామాయంపేట రూరల్: అక్కన్నపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సగర సంఘం యువకులు

మెదక్ జిల్లా కేంద్రంలోని కొదండ రామాలయంలో కల్యాణోత్సవానికి హాజరైన మహిళా భక్తులు

తూప్రాన్‌లోని రామాలయంలో కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో హాజరైన జనం

ఈతకోసం వెళ్లి ఇద్దరు యువకులు మృతి

మెదక్‌రూరల్, ఏప్రిల్ 6: ఈతకోసం వెళ్లి ఇద్దరు యువకులు ప్రమాదశాత్తు మృతి చెందిన ఘటన మెదక్ మండలంలోని బాలనగర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకున్నది. రూరల్ ఎస్ఐ మురళి, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తుడుం అనిల్(18), తుడుం నవీన్ (22) ఇద్దరు కలిసి శనివారం గ్రామ శివారులోని బొల్లారం మత్తడిలోకి ఈత కోసం వెళ్లారు. రాత్రి 8గంటల వరకు తిరిగి ఇంటికి రాక పోవడంతో కుటుంబీకులు, గ్రామస్తులు మత్తడి వద్దకు వెళ్లి చూడగా వారు వేసుకున్న బట్టలు, చెప్పులు ఉన్నాయి. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆదివారం ఉదయం గజ ఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా మత్తడిలో నవీన్ , అనిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హనుమాన్ ఆలయంలో హోమం

మనూరు, ఏప్రిల్ 6: మనూరు మండలంలోని మాయికోడ్ గ్రామంలో ఆదివారం హోమం నిర్వహించారు. వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెలా మొదటి ఆదివారం హోమం నిర్వహిస్తున్నట్లు సేవాసమితి బాధ్యులు తెలిపారు. ఆరేండ్లుగా ఈ హోమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు హోమంలో ప్రతి నెలా ఒక కుటుంబస భ్యులు పాల్గొంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఆదివారం నిర్వహించిన హోమంలో పోచరం సంగన్న కుటుంభ సభ్యులు పాల్గొన్నారని సేవా సమితి బాధ్యులు తెలిపారు. నెలలో మొదటి ఆదివారంతో పాటు శ్రీరామ నవమి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఉచిత ప్రయాణం.. ఎంతెంత కష్టం?

ఉచిత ప్రయాణంతో బస్సెక్కుతున్న మహిళా ప్రయాణికులు

మహిళా ప్రయాణికులతో కిక్కిరిసిన రామాయంపేట బస్టాండు

- బస్టాండు నిండా మహిళా ప్రయాణికులే
- కంటికి కనిపించని పురుష ప్రయాణికులు

రామాయంపేట, ఏప్రిల్ 6: ఉచిత ప్రయాణం ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఉచితం కావడంతో మహిళలు ఏ పనికైనా ఎక్కడికైనా వెళ్లాల్సి వచ్చినా ఆధార్ కార్డు తీసుకుని బస్టాండు బాట పడ్తున్నారు. ఉచిత ప్రయాణంతో ఏ ఊర్లో చూసినా, ఏ బస్టాండులో చూసినా జనమే జనం అందులో మహిళా ప్రయాణికులు ఎక్కువ. రామాయంపేట బస్టాండులో మరి దారుణంగా ప్రయా ణం చేస్తున్నారు.బస్టాండులో ప్రయాణికులు కిక్కిరిసి ఉంటున్నారు. వందల కొద్ది మహిళలు బస్టాండులో ఉంటే పదుల సంఖ్యలో పురుష ప్రయాణికులు ఉండడం విశేషం. బస్సులో నిండా మహిళలే. బస్సెక్కెందుకు మరో వంద మంది వరకు బస్సు వద్ద చేరుకున్నారు.

బీరప్ప కామరతికి బోనాల సమర్పణ

చిలిపిచెడ్, ఏప్రిల్ 6: మండలంలోని చండూర్‌లో గొల్లకుర్మ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో బీరప్ప జాతర కొనసాగుతున్నది. ఆదివారం గొల్లకుర్మ సంఘం సభ్యులు బీరప్ప, కామరతి దేవతలకు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పోతరాజుల విన్యాసాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు.

బీరప్ప కామరాతికి బోనాలు తీస్తున్న గొల్లకురుమలు

వామ్మో చిరుత

- అటవీ ప్రాంతంలో హడలెత్తిస్తున్న వన్యమృగం
- గేదెలు, దూడలే లక్ష్యంగా పంజా
- నెలరోజులుగా వరుస దాడులు
- ఆందోళనలో సమీప గ్రామాల ప్రజలు
- సీసీ కెమెరాలు, బోన్లు ఏర్పాటు

అటవీ ప్రాంతవాసులకు వన్యమృగాలపై అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ అధికారులు

ఏర్పాటు చేసిన బోను

రామాయంపేట, ఏప్రిల్ 5: రామాయంపేట మండలంలో చిరుత సంచారంతో, నెల రోజులుగా వరుస ఘటనలు జరగడంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మండలంలో రోజూ ఎక్కడో ఓ చోట చిరుత సంచరి స్తూ దాడులకు దిగుతున్నది. మండల వ్యాప్తంగా ఇప్పటికే చిరుత దాడిలో పదులకు పైనే మూగ జీవాలు బలయ్యా యి. దీంతో చీకటి పడితే ఆ గ్రామాల ప్రజలు, రైతులు బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. ఎప్పుడు ఎక్కడి నుంచి చిరుత వచ్చి దాడులకు దిగుతుందోననే ఆందోళనతో నిద్రాహారాలు మాని ఆ గ్రామాల ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నారు. మండలంలోని కాట్రియాల, లక్ష్మాపూర్, ఝూన్సీలింగాపూర్, అక్కన్నపేట, తొనిగండ్ల, సుతారిపల్లెతో బాటు వారం రోజుల క్రితం రామాయంపేట పట్టణ శివారులోని గొల్పర్తి, కోమటిపల్లి, కేసీఆర్ కాలనీల్లోకి చేరుకుని వ్యవసాయ బావుల వద్ద పశువుల పాకలో కట్టేసిన మేకలు, లేగదూడలను చిరుత ఎత్తుకెళ్తున్నది. సంబంధిత అధికారులు చిరుత దాడులకు గురైనప్పుడే గ్రామాలకు వస్తున్నారు తప్ప మళ్లీ ఇక్కడి చాయలకు కూడా రావడం లేదని వాపోయారు. రోజూ రాత్రి పూట తమ పంట పొలాలలకు చిరుత మూలంగా వెళ్లలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరుతలు పట్టుకునేందుకోసం ప్రభుత్వం బోన్లు ఏర్పాటు చేసినా ఇప్పటి వరకు చిరుత చిక్కలేదు. ఇప్పటికైనా అధికారులు తమ గ్రామాలను పట్టించుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

పట్టుకునేందుకు చర్యలు చేపడ్తున్నాం

చిరుతను పట్టుకునేందుకు అన్ని చర్యలు చేపడుతున్నాం. మండలంలోని వివిధ గ్రామాలు, పట్టణ శివారులోని కొయ్యగుట్ట, గొల్పర్తి, లక్ష్మాపూర్ గ్రామాల శివారులో సీసీ కెమెరాలు, బోన్లు ఏర్పాటు చేశాం. అటవీశాఖ పరిధిలోని చేగుంట, నార్సింగి మండలాలల్లోని గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

- విద్యాసాగర్, అటవీశాఖ అధికారి

బిక్కుబిక్కుమంటూ కూర్చుంటున్నాం

చిరుత పులి సంచారంతో తెల్లవార్లు నిద్రలేని రాత్రులనే గడుపుతున్నాం. అధికారులు వస్తున్నారు, పోతున్నారు తప్ప చిరుత గురించి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. చిరుతను పట్టుకునేందుకు శాశ్వత పరిష్కారం దిశగా వెళ్లాలి. తప్ప సీసీ కెమెరాలు పెట్టినా వాటిని పట్టుకునేందుకు బోన్లు పెట్టినా ఎలాంటి లాభం లేదు.

- నారాయణ, రైతు, రామాయంపేట

అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు

చిరుతను బంధించాలి

నెల రోజుల కాలంలో చిరుత వరుస దాడులు చేస్తున్నది. తమ పశువులను అందినకాడికి తినేస్తున్నది. ప్రభుత్వం అధికారులు బోన్లు ఏర్పాటు చేసినా వాటి జోలికి కూడా చిరుత వెళ్లడం లేదు. బోన్లను ఏర్పాటు చేసినా చిరుత దొరకలేదు. తాము చిరుత భయంతో పొలం వద్దకు కూడా వెళ్లడం లేదు. ప్రభుత్వం అధికారులు చర్యలు చేపట్టాలి.

- చింత పోషయ్య, లక్ష్మాపూర్

రెండు దూడలు పోగొట్టుకున్నా

తమ కేసీఆర్ కాలనీ పూర్తిగా కొయ్యగుట్ట అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉంది. దీంతో రాత్రిపూట చిరుత సంచరిస్తూ గాండ్రిస్తున్నది. దాని శబ్దంతో కేసీఆర్ కాలనీని డబుల్‌బెడ్ రూమ్‌లలో ఉండాలంటునే భయమేస్తున్నది. చిరుతను అధికారులు పట్టుకోవాలి. అది తమ ప్రాణాలు తీస్తుంది.

- గొంగళ్ల వెంకన్న, కేసీఆర్ కాలనీ, రామాయంపేట

గోదాం తనిఖీ చేసిన కలెక్టర్

గోదాంను తనిఖీ చేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

పాపన్నపేట, ఏప్రిల్ 6: శ్రీరామనవమి పండుగ రోజు పాపన్నపేట సివిల్ సప్లై గోదాంను కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో బియ్యం లేకపోడంతో సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాపన్నపేట గోదాంకు సన్న బియ్యం సగమే రావడంతో వాటిని డీలర్లకు పంపిణీ చేశారు. ఇంకా సగం తొందరగా పంపిచాల్సిందిగా స్టేజ్ వన్ అధికారులకు ఆదేశించారు. సన్న బియ్యంలో చాలా మట్టుకు నూకలు వస్తున్నాయని విలేకర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, తాము తహసీల్దార్‌ను అడిగితే అన్ని బాగా వస్తున్నాయని చెప్పాడన్నారు. సన్న బియ్యంలో నూకలు వస్తే వెంటనే వాపస్ పంపాల్సిందిగా తహసీల్దార్‌కు ఆదేశిస్తామన్నారు. ఆయన వెంట స్టేజ్ టు కాంట్రాక్టర్ స్కురి కిష్టయ్య, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

పాపన్నపేట, ఏప్రిల్ 6: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండలంలోని కొంపల్లి, మల్లంపేట, చీకోడ్, కొత్త లింగాయపల్లి, పాత లింగాయపల్లి, అమీర్య తండా, ముద్దాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి నూతన తెలుగు సంవత్సరాది క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్లోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి, మంజుల సాయిరెడ్డి, శ్రీకాంత్, తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరస్వతి వెంకటేశం, సొసైటీ చైర్మన్ దత్తు, మాజీ సర్పంచు దానయ్య, పోలీస్ సంగప్ప, నాగప్ప తదితరులు ఉన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రామాచారి


సమావేశంలో మాట్లాడుతున్న మనోహరాబాద్ మండలం నూతన కార్యవర్గ సభ్యులు

మనోహరాబాద్, ఏప్రిల్ 6: మండలంలోని ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా జోన్నోజి రామాచారిని ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్ తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా రాగిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా భరత్‌గౌడ్, రమేశ్, సలహాదారులుగా వెంకటేశ్ యాదవ్, మహేశ్, శివకృష్ణగౌడ్, ఆర్గనైజర్‌గా నరేశ్, కార్యదర్శులుగా తీగుళ్ల శ్రీకాంత్ ముదిరాజ్, చందుగౌడ్, కోశాధికారిగా శివకృష్ణ, శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా శ్రావణ్, ఈసీ సభ్యులుగా ప్రవీణ్, నరసింహ తదితరులను ఎన్నుకున్నారు.

ప్రేమను ఒప్పుకోలేదని యువతి ఆత్మహత్య

పెద్దోల వరలక్ష్మి మృతదేహం

చేగుంట, ఏప్రిల్ 6: తన ప్రేమకు పెద్దలు ఒప్పుకుంటలేరని పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన చేగుంట మండలం బోనాల్‌లో ఆదివారం జరిగింది. స్థానికులు, చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా, భిక్కనూర్ మండలం, భాగీర్తిపల్లికి చెందిన పెద్దోళ్ల ఎల్లవ్వ మల్లేశం దంపతుల రెండో కూతురు వరలక్ష్మి (18), రెండేండ్ల నుంచి చేగుంట మండలం బోనాల తన అక్క శిరీష వద్దే ఉంటున్నది. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో వరలక్ష్మి ప్రేమలో పడింది. ఈ విషయమై ప్రేమించిన వ్యక్తి వరుస కాదని తల్లిదండ్రులు, అక్కాబావలు మందిలించారు. రెండు రోజులుగా కితం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ప్రేమను ఒప్పుకోవడంలేదని మనస్తాపం చెంది పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. చుట్టపక్కల వారు గమనించి నార్సింగిలోని ఓ ప్రైటు దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం మేడ్చల్ దవాఖానకు తరలించారు. అక్కడ నుంచి గాంధీ దవాఖాన తరలిస్తుండగా శనివారం మృతి చెందినట్లు,మృతిరాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నటు చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై నారాయణ

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 6: తెలుగు పంచాంగ క్యాలెండర్‌ను చిన్నశంకరంపేట సబ్ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నారాయణ గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రచురించారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నీళ్ల శ్యామ్, జిల్లా సప్తయిక్ ప్రముఖ్ దూడ రవీందర్, బజరంగ్ దళ్, ప్రకాండ కన్వీనర్ విశ్వనాథ సతీశ్, తోట శ్రీనివాస్, హనుమాన్ మాలధారులు యశ్వంత్‌గౌడ్, దీక్షిత్, వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో బైక్ చోరీ

సీసీ ఫుటేజ్‌లో రికార్డైన దృశ్యం

నర్సాపూర్, ఏప్రిల్ 6: నర్సాపూర్‌లో బైక్ చోరీ అయిన ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సంగారెడ్డి మార్గంలో గల ప్రధాన రహదారి పక్కన ఓ ఇంటి ముందు బైక్ పార్క్ చేశారు. ఆదివారం ఓ దుండగుడు చైక్‌ను చోరీ చేసి అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఈ చోరీకి సంబంధించిన దృష్యాలన్ని సీసీ ఫుటేజ్‌లో రికార్డు వేశారు. పోలీసులు నిందితుడిపి గుర్తించి న్యాయం చేయాలని బాధితుడు వాపోయాడు.